వేడుకగా శ్రీవాసవి మాత అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం

బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని వాసవీనగర్‌లో ని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో అగి ్నగుండ ప్రవేశ మహోత్స వం (శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్స వం) వేడుకగా నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున కలశాలు తీసుకొని చెన్నూరురోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుండి ఊరేగింపుగా శ్రీవాసవీ మాత నామస్మరణ చేస్తు ఊరేగింపు నిర్వహించారు.చిన్నారులు దేవత వేషదారణలో ప్రత్యేకంగా నిలిచారు. కోలహలంగా మహిళలు,చిన్నారులు కోలాటం ఆడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మహిళలు తెచ్చిన కలశాలతో అమ్మవారికి అభిషేకం చేశారు.సాయింత్రం అమ్మవారి సన్నిధిలో మహిళలు పెద్దఎత్తున దీపాలు వెలిగించారు.మధ్యహా ్న సహపక్తి బోజనం చేశారు.

వాసవి మాత ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు

కావలి, జనవరి 23 ప్రభాతవార్త కావలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం వాసవిమా ఆత్మార్పణ దినోత్స వాన్ని పురస్కరించుకుని మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ పూజారి సుబ్బుస్వామి వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం మహిళలతో కిక్కిరిసిపోయింది. వాసవిమాతకు జరిగిన ప్రత్యేకపూజల నామస్మరణ ఆ ప్రాంతంలో మారుమ్రోగింది. వాసవి అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక పూలతో అలంకరించారు. అమ్మవారు బంగారుచీరలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధ్యక్షులు బైసాని చిలమాలకొండయ్యనాయుడు, ఉపాధ్యక్షుడు ఓలేటి నాగేశ్వరరావు, కార్యదర్శి చీదెళ్ల రామచంద్రరావు, ట్రెజరర్ నల్లూరు రోశయ్య, కమిటీ సభ్యులుగుర్రంచెంచురత్నం, పెండ్యాల వేమారావు, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, ఓరుగంటి సురేష్, గాదంశెట్టి మధుసూధనరావు, ఏల్చూరి రవి, తదితరులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. వాసవి వనిత లెజెండ్స్ క్లబ్ మహిళా నేతలు పాల్గొన్నారు. వైశ్య నేతలు ఓరుగంటి రామకృష్ణ, ఓరుగంటి రవి, కిషోర్, కొండలరావు, మట్టా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంటకలిసి పోయిందని, సీఎం జగన్‌కి ప్రజాస్వామ్యంపై కొంచెం కూడా గౌరవం లేదని, ఇలాంటి దుర్మార్గపు పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలే పూర్తిగా క్షీణించిపోయాయని, అభివృద్ధి అడుగంటి పోయిందని ఈ రాష్ట్రం గాడిలో పడాలంటే ఒక్క చంద్రబాబునాయుడు సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి అన్నారు. నారా.లోకేష్ 41వ పుట్టినరోజు వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అనంతరం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ ఈనెల 27న కుప్పం నియోజకవర్గం నుంచి యువగళం పేరుతో యువనేత నారా.లోకేష్ ప్రారంభించనున్న పాదయాత్ర, గతంలో వైఎస్ జగన్ అండ్ కో స్వార్థంతో చేసిన ఓదార్పు యాత్ర, పాదయాత్రల లాంటిది కాదని, ఇది ఒక నరరూప రాక్షసుడి పాలన నుంచి తెలుగుజాతిని కాపాడుకునేందుకు ధైర్యంతో చేపట్టిన యాత్రన్నారు. యువనేత చేపట్టిన భావితరాల భవిష్యత్తు యాత్రన్నారు. ఈ యాత్రకు కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు మద్దతు పలికి జగన్‌ని గద్దె దించేలా కదం తొకాలన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో మూడున్నరేళ్ళు ఒక్క అభివృద్ధి జరిగిన దాఖలాలే లేవన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ఘన విజయంతో గెలిపించుకునేలా లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు,జనవరి23ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలోని శెట్టిసముద్రంలో నూతనంగా నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారంకోసం ఈ వాటర్‌ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ వాటర్‌ప్లాంట్‌ను గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరిన్ శాతం ఎక్కువగా ఉందని దాన్ని నివారించేందుకు ఈప్లాంట్ ఉపయోగపడుతుందనా ్నరు .ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు మేళతాళాలు, బాణాసంచా మోతలతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో వైసిపిమండల కన్వీనర్ బొ్రా వెంకటసుబ్బారెడ్డి, ఎంపిటిసి సభ్యులు అబ్దుల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జాతీయ భద్రతావారోత్సవాలపై అవగాహన సదస్సు

నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య జాతీయ భద్రతా వారోత్సవాలపై నగరంలో స్థానిక ఆర్టీసీ డిపో -1 గ్యారేజీలో సంస్థలోని ఉద్యోగులకు సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శేషయ్య, ఎంవిఐ లు పాల్గొని మాట్లాడారు. రోడ్డు నియమాలను అందరూ పాటిసే ్త ప్రమాదాలు నివారించవచ్చన్నారు. వాహనాలకు క్రమం తప ్పకుండా సర్వీసులు చేయించాలన్నారు.సంస్థలోని ఉద్యోగులు ప్రయాణీకులతో మర్యాదాతో ప్రవర్తించాలని కోరారు. అలాగే బస్సుల్లో ప్రయానించే వారికి భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిఎం మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి

నెల్లూరు,జనవరి31 ప్రభావార్త-విద్య నేతాజీ సుభాస్‌చంద్రబోస్ జయంతి వేడులకు జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన 126వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని స్థానిక మినిబైపాస్‌లో గల సుబాస్‌చంద్రబోస్ విగ్రహానికి జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర కార్యదర్శి దుగ్గిశెట్టి సుజయ్‌లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సుభాస్‌చంద్రబోస్ ఆశయసాధనకు యువత పాటుపడాలన్నారు. దేశానికి కూడా సైనం ఉండాలని, హక్కులు, స్వాతంత్రం కేవలం సహనంతో సాధించలేని, ప్రత్యేక ఆర్మీని ఏర్పాటు చేసి స్వాతంత్ర ఉద్యమంలో బోస్ చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్రాన్ని పాలన పేరుతో ఆర్థికంగా దివాల తీయించి ప్రజలను పీక్కు తింటున్న వైకాపా నాయకులకు ప్రజలు నేతాజీ స్ఫూర్తితో బుద్ధి చెప్పాలని కోరారు. నిస్వార్థంగా ప్రజల బాగు కోసం రాజకీయాల్లోకి వచ్చిన తమ అధినేత పవన్‌కళ్యాణ్ ను ఆదరించాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవిచనున్నాయని, అధికార వైకాపా కాలగర్భంలో కలిసిపోవటం ఖాయమన్నారు. అనంతరంవిద్యార్థులకు మిఠాయిలు పింపిపెట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు కలువాయి సుధీర్, శ్రీధర్, జీవన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కామాక్షితాయికి మూడు వెండి కిరీటాలు బహుకరణ

బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారికి నెల్లూరుకి చెందిన వాకాటి రాధమ్మ, పెంచలరెడ్డి జ్ఞాపకార్ ్థం విజయ్ కుమార్‌రెడ్డి ఒక్కకేజీ 251 గ్రాముల 5 వందల మిల్లీ గ్రాములు మూడు వెండి కిరీటాలు శ్రీకామాక్షితాయికి బహుకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ,దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు వారిని స్వాగతించి వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. వారికి శేషవస్త్రములు అందజేశారు.

టిడిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయం

ముత్తుకూరు, జనవరి23, ప్రభాతవార్త వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో టిడిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయమని వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు.సోమవారం ముత్తుకూరు మండలంలో గడపగడపకి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అధికారదాహం కోసం చంద్రబాబునాయుడు వర ్ధంతికి జయంతికి తేడా తెలియని తన కుమారిడిని అందలం ఎక్కించారు.యువగళం పేరుతో తమ కుమారిని చేత పాదయాత్ర చేయించారని అన్నారు.మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని,జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత ముఖ్యమంత్రి గా ఉండిపోతారని ఆయన అన్నారు.అనంతరం బ్రాహ్మణ వీధి,రాజీవ్‌కాలనీ,పాతఅర్జునవాడను ఈదూరు రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడి ్డ,ఎంపీపీ గండవరపు సుగుణ,ఉపాధ్యక్షుడు పోలిరెడ్డి చిన్నపురెడ్డి,మారు సుధాకర్‌రెడ్డి,నెల్లూరు శివప్రసాద్,మాచిరెడ్డి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు సకాలంలో అందించండి

నెల్లూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, మెరుగైన వైద్యసేవలు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరు వారి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, ఖర్చుల వివరాలను వైద్యాధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు సకాలంలో అందించాలని, ఓపి స్లిప్పులకు సంబంధించి ఒక కాపీని పేషెంట్లకు కూడా ఇవ్వాలని, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది వివరాలు తెలిపే బోర్డులు, మందుల స్టాక్ వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డులను ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. డ్యూటీ డాక్టర్లు సెలవులో ఉంటే ఆ వివరాలను రోగులకు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి ఎదుట బస్సు షెల్టర్ నిర్మాణానికి ఓ స్వచ్ఛంధ సంస్థ ముందుకు రాగా, అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, డీఎంహెచ్‌వో పెంచలయ్య, సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ఎంవో ఉషాసుందరి, సివిల్ సర్జన్ మునికృష్ణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, హరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు చేస్తాడు...ముడుపులతో ఉద్యమాలకు స్వస్తి

నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి వైసీపీలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెలిచిన రెండేళ్ళలో ఉద్యమాలు పేరుతో కోట్లాది రూపాయలను దోచుకున్నాడని అందుకు నిదర్శనం రైస్ మిల్లర్లపై ఉద్యమమని, ఇప్పుడు అధికారంలో ఉన్న ఆయన ప్రజల ధనాన్ని ఇంకెంత దోచుకుని ఉంటాడో ఆయన నిర్మించుకుంటున్న భవంతే ఒక మచ్చుతునకని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ వెల్లడించారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటంరెడ్డి పుట్టడడమే పెద్ద స్థితిమంతులుగా పుట్టినట్లు చెప్పుకుంటున్న ఆయన ఆస్తి ఆయన ఎమ్మెల్యేగా గెలవకమునుపు ఎంతుండేదో అందరికి తెలుసున్నారు. నేడు కోట్లాది రూపాయలు ఏలా వచ్చాయో చాలామందికి తెలుసన్నారు. నిన్న ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పది పెద్దరెడ్ల కుటుంబాలు తనను అత్యాచారం చేశారని, రాజకీయం మొత్తం పెద్ద రెడ్ల రాజ్యం అయిపోయిందని, పదవులు తమ కుటుంబసభ్యుల కోసమే కోరుకుంటున్నారని, కుటుంబపాలన చేసేస్తున్నారని ఆయన ఆరోపించడం విడ్డూరంగా ఉందని, త్వరలోనే ఎమ్మెల్యేగా తన తమ్ముడు పోటీ చేస్తాడని పబ్లిక్‌గా శ్రీధర్‌రెడ్డి చెప్పడం నీది కుటుంబ వారసత్వం కాదాని, నీకో న్యాయం ఇతరులకో న్యాయమాని అబ్దుల్ ప్రశ్నించారు. శ్రీధర్‌రెడ్డి వేలాది ఎకరాలు, ఫ్యాక్టరీలను ప్రజలకు అంకితం చేసి దానధర్మాలు చేసి ఆస్తి పాస్తులు అమ్ముకుని సర్వస్వం ప్రజల కోసం ధారపోసి రాజకీయాల్లో కోనసాగుతున్నానని అన్నారని గతంలో ఈన తల్లిదండ్రుల దగ్గర నుంచి ఎంత ఆస్తి సంక్రమించిందో తెలుపాలని అజీజ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కాలేజీల దగ్గర చందాలు వసూలు చేశాడని ఆరోపించాడు. 2019లో ఎన్నికల తరువాత తన సోదరుడు అయిన గిరిధర్‌రెడ్డిని అత్యంత ధనవంతుడుగా పరిచయం చేశాడని అబ్దుల్ గుర్తుచేశాడు. కంటి తుడుపు చర్యగా నలుగురు వైసీపీ కార్యకర్తలకు కొద్దిగా సహాయం చేశాడన్నారు. శ్రీధర్‌రెడ్డి మాటలు చేస్తూంటే మతిస్థితం లేని వ్యక్తి మాట్లాడుతున్నట్లు మాట్లాడుతున్నాడన్నారు. సావిత్రిని పెట్టి మహానటి సినిమా తీశారని, రూరల్ ఎమ్మెల్యేని పెట్టి మహానటుడు అనే సినిమా తీయాలన్నారు. మానవత్వం లేని వ్యక్తుల్లో మొదట వ్యక్తి శ్రీధర్‌రెడ్డన్నారు.ఈ కార్యక్రమంలో జన్ని.రమణయ్య, దొడ్డపనేని.రాజానాయుడు, పెంచలనాయుడు, హయాత్‌బాబా, సురేంద్రబాబు, సాభీర్‌ఖాన్, జలదంకి.సుధాకర్, కనపర్తి.గంగాధర్, సుబ్రమణ్యం, సురేంద్ర, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచడం అభినందనీయం

కావలి, జనవరి 23 ప్రభాతవార్త యువత, విద్యార్థులు క్రీడలలో మక్కువ పెంచుకుని ఆరోగ్యంగా ఉండాలని నెల్లూరుజిల్లా ఎస్పీ విజయ్‌రావు పిలుపునిచ్చారు. కావలి పట్టణ జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో జరుగుతున్న జగనన్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్2 ఫైనల్ మ్యాచ్ కార్యక్రమంలో సోమవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్పీ విజయ్‌రావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎస్పీలు ఇద్దరూ క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వారిద్దరూ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విజయ్‌రావు మాట్లాడారు. కావలిలో నెలరోజులుగా క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచేలా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి క్రికెట్ పోటీలను ప్రోత్సహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. యువత, విద్యార్థులు విధిగా నిత్యం క్రీడా మైదానంలో అడుగు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానసిక రుగ్మతలను మటుమాయం చేసి సంపూర్ణ ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కావలి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో గత కొన్ని రోజులుగా క్రికెట్ పోటీలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. కావలి నియోజకవర్గంలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో పాఠశాలస్థాయి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకటరమణ, వైసిపి నేతలు, క్రీడాకారులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నెల్లూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేయడం వలన కలుగు లాభాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ రూపొందించిన వాల్‌పోస్టర్లను సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్‌బాబు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రిజిస్ట్రార్ ఎ.బాలాంజనేయులు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల నుంచి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

నెల్లూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డీఆర్‌వో వెంకటనారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను ప్రజల నుంచి వారు స్వీకరించారు. అంతకుముందు సంయుక్త కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షిస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు స్పందన లాగిన్‌లను తెరిచి అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ఆఫీస్ ద్వారానే ప్రత్యుత్తరాలు జరపాలని సూచించారు. అలాగే ఏపీ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా ముఖ హాజరు తప్పనిసరిగా ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులందరూ నూరు శాతం ముఖ హాజరయ్యేట్టు పర్యవేక్షించాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి

బిట్రగుంట,జనవరి23,ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం సమర్పించారు .మండల కేంద్రమైన బోగోలులో సోమవారం సి.ఐ.టి.యు ఆద్వర్యంలో భవననిర్మాణ కార్మికులు తమసమస్యల పరిష్కారంకోసం బోగోలునుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శన నిర్వహించారు.అనంతరం తమసమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందించారు.భవన నిర్మాణ కార్మి కులు సంక్షేమ నిదుల్ని దారిమళ్ళించవద్దని సంక్షేమ నిదినుండి 59సంవత్సరాలు నిండిన భవననిర్మాణ కార్మికులకు నెలకు 6000రూపాయల పెన్షన్ చెల్లించాలని నిలిఎ వేసిన సంక్షేమ పదకాలని పునరుద్దరించాలని అదిక ధరల్ని అదుపుచేయాలని కేరళలోలాగ ప్రజాపంపిణి వ్యవస్తద్వారా 17రకాల నిరత్యావసర వస్తువుల్ని అందించాలని డిమాండ్‌చేశారు.మండల సి.ఐ.టియు కార్యదర్శి చల్లా నరహరి ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆసంఘం జిల్లా అద్యక్షుడు ఎస్.కె చాంద్ బాష,కార్యదర్శి ఎ.గోపాల్,సి.పి.ఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య,ఉపాద్యక్షుడు బాదుల్ల,భవన నిర్మాణ సంఘం నాయకుడు తుమ్మల శ్రీనయ్య,బ్రహ్మ య్య,తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళూరులో గడప,గడపకు మన ప్రభుత్వం

బిట్రగుంట,జనవరి23,ప్రభాతవార్త:బోగోలు మండలం తాళ్ళూరు గ్రామంలో సోమవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది.నియోజకవర్గంలో 84వరోజులో భాగంగ జరిగిన ఈకార్యక్రమంలో కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి,తాళ్ళూరు చైతన్యనగర్‌లో ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పదకాలగూర్చి వివరించారు.గ్రామాలలో కొత్తగ ఏర్పాటుచేసిన సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు,వాలంటీర్లును సమన్వయం చేసుకొని క్షేత్రస్తాయిలో లబ్దిదారులందరికి అర్హత వుంటే ప్రభుత్వ పదకాలు అందేలా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్దికూడా తగు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు,ఎం.పి.టి.సి సభ్యుడు ఎ.కె సుందర్‌రాజు సీనియర్ నేతలు సి.పెంచలయ్య,సుంకే మాల్యాద్రి,అమిరిశెట్టి శ్రీనివాసులు,ఎం.పి.డి.ఒ ఆర్.గోవిందరావు సచివాలయ అధికారులు గ్రామ మండల నేతలు పాల్గొన్నారు.

అంకమ్మతల్లి సువర్ణ యంత్రానికి భారీ విరాళం

కందుకూరు,జనవరి23,ప్రభాతవార్త కందకూరు గ్రామదేవత,ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున: నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. శాననభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి పర్యవేక్షణలో భక్తుల ఆధ్వ ర్యంలో ప్రతిష్టాత్మకంగా ఆలయ పున:నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి.అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి భక్తులు తమ వంతు బంగారాన్ని అమ్మవారికి విరాళంగా సమర్పిస్తు న్నా రు.సోమవారం పలువురు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డినికలిసి ఆయన సమక్షంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు.మురహరిశెట్టి మోహన్‌ధర్మపత్ని వెంకటరత్నం 5,716లు,కనిగిరికి చెందిన వలేటి మురళీకృష్ణ 5,716లు,పిసి పల్లెకు చెందిన శ్రీకాంత్,నెల్లూరుకు చెందిన కాలంగి వెంకటేశ్వర్లు వారి కుటుంబసభ్యులు ఒక్కొక్కరు 5,716లు మొత్తం 22,864రూ లను కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.

టిడిపి కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

కందుకూరు,జనవరి23,ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నేతలు పలు కార్యక్రమాలు చేపట్టారు.టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో పేదలకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశారు.అనంతరం యువగళం లోగోను ఆవిష్కరించారు.మాజీ శాసనసభ్యుడు దివి శివరాం ముఖ్య అతిధిగా హాజరై పలు సేవా కార్యక్రమాలు జరిపారు.పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఏరియా వైద్యశాలలోని 120మంది రోగులకు పండ్లు అందజేశారు.కొంతమందికి తోపుడు బండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,వేముల గోపాల్‌రావు,మాదాల లక్ష్మీనరసింహం,ఆ పార్టీ నాయకులు ఎస్‌కె రఫీ,దివి సౌభాగ్య,కల్లూరి శైలజ,ఆదెమ్మ,ముచ్చు రాజ్యలక్ష్మీ,లోకేష్ అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ 40వ జన్మదినోత్సవ వేడుకలు

కందుకూరు,జనవరి23,ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.పామూరు రోడ్డులోని రాజేష్ కార్యాలయంలో 40కేజీల కేక్‌ను కటచేసి కార్యక్రమాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నెల 27నచేపట్టబోయే యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.రాజేష్ ఆధ్వర్యంలో లోకేష్ పాదయా త్రకు సంఘీభావం తెలుపుతూ అందరం హాజరవుతామని పేరొ న్నారు.ఈ కార్యక్రమంలో పొడపాటి శ్రీనివా సరావు,మాదాల రవీంద్ర,బత్తిన వెంకటేశ్వర్లు,శ్రీకాంత్,ప్రభాకర్,సురేష్,నాగేశ్వరరావు,బ్రహ్మయ్య,శివాజీ,రవి,వెంకట శ్వర్లు,పిన్న మరాజు ప్రభాకర్,ప్రసాద్,నరసింహం,కె.వసంత,జి.పద్మ,సునీత,రావి పద్మ తదితరు లు హాజరైయ్యారు.

గుడ్లూరులో నారాలోకేష్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి.ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

కోర్టు ఆవరణలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు పార్లమెంటు టీడీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు షేక్.రియాజ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా.లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారను. నారా.లోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్రను దిగ్విజయం కావాలని, భవిష్యత్తు తరాలకు లోకేష్ దిక్సూచిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువకులంతా పాదయాత్రలో పాల్గొని సాఫీగా సాగేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నన్నేసాహెబ్, శ్రీహరినారాయణ, బద్దెపూడి.రవి, మురళి, సుందరయ్య అంకయ్యచౌదరి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంపై మహిళలు దృష్టి సారించాలి

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : పొదుపు గ్రూపులు తమ స్వయం అభివృద్ధిని మరింత పెంపొందించుకోవడానికి పెరటి కోళ్ల పెంపకంపై దృష్టి పెట్టాలని ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో ఈ పథకానికి సంబంధించిన సీసీలతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి 100 పెరటి కోళ్ల పెంపకం పథకం మంజూరయిందన్నారు. 16 పెట్టలు, 4 పుంజులు రూ. 3,500లతో గ్రూపుకు అందజేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు 30 కిలోల దాణా, వ్యాక్సినేషన్ కూడా అందజేయడం జరుగుతుందని, పొదుపు మహిళలు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీసీలు కూడా గ్రామాల్లో మహిళల్లో అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీలు రాజశేఖర్, శ్రీనివాసులు, హరి, వసంత, సౌరిలు ఉన్నారు.

జంతు సంక్షేమంపై అవగాహన కల్పించండి

నెల్లూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా జంతు సంక్షేమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జంతు హింసను నివారించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా జంతు హింస నివారణ సంస్థ కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతు సంక్షేమం ఓ సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. జంతు హింస నేమని 1960 సంవత్సరంలో ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టాలను చేసిందన్నారు. జంతు సంక్షేమం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడడం వలన మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(జి)లో పౌరుల ప్రథమ కర్తవ్యంగా పొందుపరిచిందన్నారు. ఆ చట్టాలను గౌరవించి కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. జంతు సంక్షేమ చట్టాలను విస్తృతంగా ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జంతు సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఇందులో ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, విద్యా సంస్థలు వారి వారి పరిధిలో తమ వంతు సహాయ సహకారాలను అందించేందుకు ముందుకు రావాలన్నారు. జంతు సంక్షేమం మన అందరి సంక్షేమం అనే నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. నెల్లూరు నగరంలో ఆవులు ఎక్కువగా రహదారులలో కనిపిస్తూ రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని, వాటిని తక్షణమే గోశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాలల్లో జంతు సంక్షేమంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. వీధి కుక్కలకు రబీస్ వ్యాక్సిన్ వేయించాలన్నారు.పశు వైద్యశిబిరాలను ముమ్మరంగా చేపట్టి అవసరమైన మందులు వేయాలన్నారు.

దోర్నాదుల శేషయ్యకు వడ్డాదిపాపయ్య అవార్డు

సంగం జనవరి 23 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామానికి చెందిన దోర్నాదుల శేషయ్యకు అంతర్జాతీయ చిత్రకళా పోటీలలో వడ్డాది పాపయ్య అవార్డు అందుకున్నారు. అమలాపురంలో అంతర్జాతీయ చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. దృశ్యకళల చైర్‌పర్సన్ కుడుపూడి సత్యశైలజా భరత్, అమలాపురం మున్సిఫల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్రమణి మరియు కోనసీమ చిత్రకళా పరిషత్ వ్యవస్థాపకుడు కొరసాల సీతారామస్వామి చేతులు మీదుగా అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

మాభూములు చూపించండి-గిరిజనుల వినతి

సంగం జనవరి 23 ప్రభాతవార్త సంగం మండలం తరుణవాయి గ్రామానికి చెందిన 5 మంది గిరిజనుల భూములను వారికి చూపించాలని ఆల ిండియా ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టీ వెల్ఫేర్, రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు రెవిన్యూ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు 2005లో ఐదు మంది గిరిజనులకు ఒక్కోక్కరికి సుమారు 30 నుండి 50 సెంట్లు వరకు ప్రభుత్వం భూమి ఇచ్చి పాసుపుస్తకాలు కూడా ఇచ్చిందని ఆయన తెలిపారు. ఇంతవరకు వారికి ఆభూములు చూపించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి గిరిజనులకు కేటాయించన భూములను వారికి చూపించాలని ఆయన ఇన్‌చార్జి తహసిల్దారు లక్ష్మీప్రసన్నకు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట గిరిజనులు కూడా ఉన్నారు.

ఎంప్లాయ్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఒ నరసింహారావు,ఇఒపిఆర్‌డి శ్యామ్,సచివాలయం సిబ్బందితో కలిసి విలేజ్ వార్డు సచి వాలయం గవర్నమెంట్ ఎంప్లాయ్స్ అసోసియేషన్‌క్యాలండర్ ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్, మహిళా పోలీస్ లక్ష్మీ, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, డిజిటల్ అసిస్టెంట్ జగదీష్, రామకృష్ణా, సజ్జా అనీల్, అరిగొండ విజయ్, వెల్ఫేర్ అసిస్టెంట్), అగ్రికల్చర్ అసిస్టెంట్ అనిత, మహిళా పోలీస్ లక్ష్మీ, వెల్ఫేర్ అసిస్టెంట్ జగదీష్, పంచాయితీ సెక్రటరీ నాయబ్‌రసూల్, డిజిటల్ అసిస్టెంట్ సలీం, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ చలపతి, వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ, సుందర్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, వినయ్‌క్రాంత్, సౌర్య వెల్ఫేర్లు అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

వింజమూరు,జనవరి23ప్రభాతవార్త: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను వింజమూరు పాతబస్టాండు సెంటర్‌లో టిడిపి పట్టణ అధ్యక్షులు, యువ నాయకులు , కోమూరు నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డిలు హాజరయ్యారు. ముందుగా కేక్‌ను కటచేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ ఈనెల 27నుండి కుప్పం నుండి 4వేల కిలోమీటర్లు, 400రోజుల్లో యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ , వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించేందుకు , యువతలో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ఈయాత్రను చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకపు పాలన కొనసాగుతుందన్నారు. ఈపాలనను అంతమొం దించేందుకే యువ నాయకుడు లోకేష్ పాదయాత్రను ప్రారంభిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకులు నూతలపాటి జయలక్ష్మి, సీనియర్ నాయకులు ఖాజావలి, కొండపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతాచారి, , చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, గురజాలవాసు, ఎం.వెంకటేశ్వర్లు, రామ్మోహన్, వై.శ్రీనివాసులునాయుడు, ఆరికొండ శ్రీనివాసులు, టి.అంకయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నారాలోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం కావాలి

కావలి, జనవరి 23 ప్రభాతవార్త మాజీ మంత్రి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు మాలేపాటి నాయకత్వంలో ఘనంగా జరిగాయి. జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. రామమూర్తిపేటలోని నందదీప్ సాయిసమాజ్ షిర్డిబాబా ఆలయంలో టిడిపి నేతలు మాలేపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించి, వేదమంత్రాలు జపిస్తూ 105 కొబ్బరికాయలు బాబా గుడిలో సమర్పించారు. నారా లోకేష్‌బాబు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుడిని ప్రార్థించారు. మందిరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందచేసి చిన్నారుల చేత హ్యాపీ బర్త్‌డేటు నారా లోకేష్ అంటూ కేరింతలు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి చేశారు. కావలిలో నారాలోకేష్ జన్మదిన వేడుకలను అందరికి తెలిసేలా చాటిచెప్పారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ఈ నెల 27వ తేదీ నుండి నారాలోకేష్ బాబు యువగళం పాదయాత్ర ప్రారంభిస్తున్నారన్నారు. జయప్రదం కావాలన్నారు. నారాలోకేష్‌బాబు యువగళం పాదయాత్రకు వైసిపి ప్రభుత్వంలో వణుకు పుడుతుందన్నారు. నారాలోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, కాకి ప్రసాద్, మొగిలి కల్లయ్య, దేవకుమార్ మాదిగ్, కోటా రామేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వాసవి అమ్మవారి ఆలయంలో "మాలేపాటి ప్రత్యేక పూజలు"

కావలి, జనవరి 23 ప్రభాతవార్త తెలుగుదేశంపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బా నాయుడు కావలి పట్టణంలోని వాసవి అమ్మవారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ కమిటి బాధ్యులు మాలేపాటికి స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ కమిటి బాధ్యులు మాలేపాటిని దుశ్శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వేదపండితులు ఆయనను ఆశీర్వదించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య శ్రీకాంత్ దంపతులు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరివీధి ప్రసాద్, ఆలయ కమిటి బాధ్యులు, వైశ్యనేతలు పాల్గొన్నారు.

మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

వరికుంటపాడు జనవరి 23 ప్రభాతవార్త : నేతాజి సుభాష్ చం ద్రబోస్ జయంతి సందర్భంగా మండలంలోని కాకొల్లువారిపల్లి ఉన్నత పాఠశాల లో పాఠశాల పూర్వ విద్యార్థి ,న్యాయవాది కె.మల్లికార్జున నాయుడు ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నేతాజీ విగ్రహాన్ని సర్పంచ్ ఆరికొండ పెంచలమ్మ ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దాత మల్లికార్జుననాయుడు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యనభ్యసించి,ఉన్నత స్థితిలో ఉన్నానని కాబట్టి విద్యార్థులకు దేశ భక్తిని పెంపొందేలా నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.10 వ తరగతి విద్యార్థులకు ఎటువంటి అవసరం ఉన్న తన వంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు,గ్రామ పెద్దలు కె.వెంకటరత్నం,చెన్నారాయుడు,మురళి,వెల్ఫేర్ అసిస్టెంట్ కొండపనాయుడు ,విద్యార్థిని ,విద్యారులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

ఉదయగిరిలో లోకేష్ జన్మదిన వేడుకలు

ఉదయగిరి జనవరి 23 ప్రభాతవార్త
ఉదయగిరి బసా ్టండ్ సెంటర్‌లో నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోలుబోయిన చెంచలబాబు యాదవ్ మాట్లాడుతు రాష్ట్రంలో అరాచక పాలన ఏర్పడి ఉందని ఇలాంటి సమయంలో నారా లోకేష్ బాబు పాదయాత్ర ఒక సాహస యాత్రేనని అందరు కలిసి కట్టుగా వచ్చి లోకేష్ బాబు యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. లోకేష్ బాబు పాదయా త్రతో తెలుగుదేశం పార్టీ ప్రజలలోకి మరింతగా ప్రజ లకు చేరువై వైసిపి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు,దుర్మార్గాలకు అడ్డుకట్ట వేయాలని రాబోయే రోజు లలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ భయ్యన్న, మండల టిడిపి ఉపా ధ్యాక్షులు నల్లి పోగు నరసింహులు, టిఎన్‌టియుసి మండల అద్యక్షులు మహభాషా, బిసిసెల్ అద్యక్షులు నర సింహ రాజు,తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వహాక కార్యదర్శి బొజ్జా నర సింహులు,ఎస్సి సెల్ అద్యక్షులు నల్లిపోగు రాజా, తెలుగుదేశం నాయకులు సందాని,కాన్షా,పిచ్చ య్య, బాలకృష్ణా,శివా, తదితరులు పాల్గోన్నారు.

నేడు జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీని విజయవంతం చేయండి

నెల్లూరుటౌన్, జనవరి 23, ప్రభాతవార్త: ఈ నెల 24వ తేదీ మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నెల్లూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని మెప్మా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం ఈ ర్యాలీ నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న సర్వోదయ కళాశాల నుంచి విఆర్ కళాశాల వరకు ఉదయం 8:30 గంటలకు జరుగుతుందని తెలిపారు. అనంతరం జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా చాంపియన్‌లను గెలుచుకున్న బాలికలకు సన్మానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌లు ప్రారంభిస్తారన్నారు. అన్ని శాఖల డిపార్ట్‌మెంట్ల పీడీ, ఐసీడీయస్, సీడీపీవోలు, డీసీపీయు, ఆడపిల్లలు, అంగన్‌వాడీ వర్కర్లు ర్యాలీకి హాజరవుతారని, పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీకి అధికారులు, సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అలుపెరుగని పోరాటయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్

కావలి రూరల్..జనవరి 23 ప్రభాతవార్త స్వాతంత్రోద్యమ పోరాటంలో బ్రిటీష్‌వారిని గడగడనాడించి అలుపెరుగని పోరాటం చేసిన పోరాటయోధుడు నేతాజి సుభాష్‌చంద్రబోస్ అని ప్రజావైద్యుడు కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు తెలియచేశారు. స్థానిక డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌నందు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో సోమవారం నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు వారి తనయుడు యన్.సాయివర్షన్, మాజీ కౌన్సిలర్ షేక్. మస్తాన్‌లు మాట్లాడారు. నేతాజి సుభాష్‌చంద్రబోస్ 1897 జనవరి 23వ తేదీన భారతదేశంలోని కటక్ ప్రాంతంలో ప్రభావతిదేవి, జానకినాథ్ బోస్ దంపతులకు జన్మించడం జరిగిందన్నారు. 1920లో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీస్‌కు ఎన్నిక అయినా... దానినుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామం వైపుకు అడుగులువేసి స్వాతంత్రోద్యమంలో ప్రధానపాత్రను పోషించడం జరిగిందన్నారు. రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా ఎన్నికయ్యి సిద్ధాంత పరమైన అభిప్రాయ విభేధాల వలన ఆ పదవిని త్యజించి ఆజాద్‌హింద్‌ఫౌజ్‌ను సింగపూర్‌లో స్థాపించి బ్రిటీష్‌వారి గుండెల్లో దడ పుట్టించిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్, దంతవైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్‌బాబు, విశ్రాంత వసతి గృహ సంక్షేమ అధికారి యస్.కె.ఖాదర్‌బాషా, వైద్యశాల పిఆర్ఓ అక్కిలిగుంట ఆనంద్, సిబ్బంది ఉదయ్‌కుమార్, మాలతి, సంధ్య, కృష్ణవేణి, రమణి తదితరులు పాల్గొన్నారు.

వేరుశెనగ ప్రదర్శన క్షేత్రం నిర్వహణ

కావలి రూరల్, జనవరి 23 ప్రభాతవార్త జాతీయ ఆహారభద్రతా మిషన్ పథకంలో నిర్వహిస్తున్న వేరుశెనగ పంటపై కావలి మండలం అన్నగారిపాలెం గ్రామంనందు సోమవారం రైతులకు వేరుశనగ పంటపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించడం జరిగింది. ఈ క్షేత్రంలో వేరుశెనగ పైరుసాగులో ఖర్చు ఎక్కువగా ఉన్నందున తక్కువ పెట్టుబడులకు మేలైన వర్గాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి ఎడిఎ కన్నయ్య పాల్గొని రైతులకు పలు సలహాలు, సూచనలు తెలియచేశారు. రైతులు విత్తనం మోతాదు తగ్గించుకోవాలని తప్పనిసరిగా జీవశీలీంద్ర నాశని పైకోడర్మా విరిధి 5గ్రాముల పొడి 1కెజి విత్తనానికి వాడాలని సూచించారు. వేరుకుళ్లు వచ్చు ప్రాంతాలలో పంటమార్పిడిని చేపట్టి చిరుధాన్యాలను సాగుచేయాలని సూచించారు. పైపాటుగా విరిడి శిలీంధ్రాన్ని పసువుల ఎరువుతో మగ్గపెట్టి వాడు విధానాన్ని రైతులకు తెలియచేశారు.పంటలో రసం పీల్చే పురుగుల ఉన్నతిని తగ్గించేందుకు పసుపుపచ్చ జిగురు అట్టలు వాడుట వలన కలుగు లాభాలను రైతులకు వివరించడం జరిగింది. దుక్కి ఎరువును తగ్గించుకుని పాస్కో బ్యాక్టీరియా జీవఎరువులలో వినియోగించాలనిసూచించారు. రైతులకు రాయితీలపై పాస్కో బ్యాక్టీరి యా పైకోడర్మా విరిడిలను పంపిణి చేయడం జరిగింది. కావలి మండల ఎంఎఓ ఎ.లలిత, రైతులు పాల్గొన్నారు.

యువగళం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు ఈ నెల 27న చేపట్టనున్న యువగళం పాదయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావాలని కోరుకుంటూ టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి అభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల 101 టెంకాయలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి సీహెచ్ కృష్ణచైతన్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాల రవి, వెంకటేశ్వర్లు, వై. వెంకటరమణమ్మ, హరిబాబు, మల్లికార్జున్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్యామ్, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, చక్కా మదన్, మహేష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : మాజీ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను సోమవారం కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో లోకేష్‌బాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కోవూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

– యువగళం పాదయాత్ర విజయవంతం అవుతుంది నారా లోకేష్‌బాబు చేపట్టనున్న యువగళం పాదయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం అవుతుందని, ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా దీనిని ఎవరూ ఆపలేరని దినేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేవలం లోకేష్‌బాబు పాదయాత్రను అడ్డుకునేందుకే ముఖ్యమంత్రి జీవో నెంబర్-1ను తెరపైకి తెచ్చారన్నారు. గతంలో బ్రిటీష్ పాలనలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణిచేందుకు ఆ జీవో తెస్తే దానిని ఇప్పుడు అమలు చేయడం ఎంతవరకు సబబన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అనుకుంటే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలు పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంకల్ప యాత్రకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు బందోబస్తు కల్పించి ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోలేదా అని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం యాత్ర విజయవంతం అవుతుందని పేర్కొన్నారు.

అల్లూరులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

అల్లూరు, జనవరి23, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల్ని సోమవారం అల్లూరు మండల తెలుగుదేశంపార్టీ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగ టి.డి.పి సీనియర్ నాయకులు బీదా గిరిధర్ సమక్షంలో తెలుగు యువత కేక్ కట్‌చేసి బాణా సంచావేడుకలు,బాండ్ మేళాలతో లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగ జరుపుకున్నారు.ఈసందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతు నారా లోకేష్‌బాబు 40వ జన్మదిన వేడుకలు అల్లూరు మండల తెలుగుయువత ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా వుందని నారా లోకేష్‌బాబు 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేపడుతున్నారని పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఉత్సాహంగా వున్నా రన్నారు.నార్తఆమలూరు గొల్లపాళెం చైల్డ్ ఆశ్రమంలో లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. బుర్ల కృష్ణారెడ్డి,బండి శ్రీనివాసుల రెడ్డి,కలికి శేఖర్‌రెడ్డి,నేలపురెడ్డి హరీష్‌రెడ్డి,అలగరరమణ్య,చెంతాటి.రాజశేఖరబాబు,దయా కర్,జగన్ మోహన్‌రావు,అంబటి రాజేంద్ర,తెలుగుదేశంపార్టీ యువత,నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేలా ముత్తూట్ మినీ ఫైనాన్స్ నూతన బ్రాంచ్ శాఖ అధికార ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైస్ ఎంపీపీ నరసిం హులురెడ్డి అన్నారు. కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆ బ్రాంచ్ శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా ఖాతాదారుల మన్ననలు కూడా పొందాలన్నారు. ఖాతాదారులు కూడా శాఖ అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్రాంచ్ శాఖను ప్రారంభించిన వైస్ ఎంపీపీ బ్రాంచ్ ఏరియా మేనేజర్ గోపీనాథ్ శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వంశీ, సిబ్బంది మదన్, సౌమ్య, ప్రసాద్‌తో పాటు ఖాతాదారులు వెంకట సుబ్బయ్య, కృష్ణారెడ్డి, రవి, వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణీ

కోవూరు, జనవరి 23 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామానికి చెందిన ఈ. సునీల్ వికలాంగుడు కావడంతో మూడు చక్రాల బ్యాటరీ సైకిల్ కావాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జమ్మిపాలెం గ్రామానికి వెళ్లిన రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి లు సునీల్‌కు ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ నాయకులు ఎం. చిరంజీవి, వెంకటేశ్వర్లు, జి. వెంకయ్య, పి. విజయ్‌లు ఉన్నారు.

ట్రస్టు ద్వారా చిన్నారులకు బాండ్లు పంపిణీ

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : తల్లిదండ్రులను కోలో ్పయిన చిన్నారులకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారి టబుల్ ట్రస్టు ద్వారా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి యవారికి అండగా నిలిచారు. ఈ మేరకు సోమ వారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోవూరులోని పారువేట వీధిలో తండ్రిని కోల్పో యిన నాపా గీతాంజలికి 20 వేలు, నాపా సురేంద్రకు 20 వేలు, గమళ్లపాలెంకు చెందిన బి. మౌనికకు 20 వేలు చొప్పున పదుగుపాడు సహకార సొసైటీలో ఫిక్స్ చేసి దానికి సంబంధించిన బాండ్లను ఆ చిన్నా రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశా రు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, పదుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. హరిప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, సీఐ రామకృష్ణారెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, భాస్కర్‌రెడ్డి, జగదీష్, తదితరులు ఉన్నారు.

30న జరిగే విశ్వనాథ్ మాదిగ అభినందన సభను విజయవంతం చేయండి

నెల్లూరుటౌన్, జనవరి 23, ప్రభాతవార్త: ఈ నెల 30వ తేదీన ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు వై.కె.విశ్వనాథ్ మాదిగకు అభినందన సభ జిల్లా కేంద్రమైన నెల్లూరులోని కొండాయపాళెం గేటు సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో జరుగుతుందని ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ గొల్ల పల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు మంద పెంచలయ్య మాదిగ సంయుక్తంగా తెలిపారు. సోమవారం అంబేద్కర్ భవనంలో జరిగిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 11న బెంగళూరులో జరిగిగిన ఎంఎస్పీ జాతీయ మహాసభలో జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీయస్ ఉద్యమంలో గత 28 సంవత్సరాలుగా మాదిగ మరియు అన్ని వర్గాల ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన వై.కె.విశ్వనాథ్ మాదిగను నూతన ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరిగిందని, అందులో భాగంగా ఈ నెల 30న నెల్లూరు జిల్లాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నందు ఆయనకు అభినందన సభ భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల విస్తరించిజేసి మహాజనులకు రాజ్యాధికారం సాధించడం కోసం జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, అగ్రవర్ణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, మహిళా జిల్లా ఇన్‌చార్జ్ గేరా జానకిమాల, మహిళా విభాగ కన్వీనర్ చల్లా మనీషా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మాచారం విజయలక్ష్మీ మాదిగ, తాళ్లూరి శేషయ్య మాదిగ, బద్దిపూడి వివేక్ మాదిగ, గుంటగాని ఏలియా, కోళ్లగట్ల మణి, సునీల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, మాజీ పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి నారా.లోకేష్ పుట్టి నరోజులను వేడుకలను తెలుగుదేశం పార్టీ నగరని యోజకవర్గ అధ్యక్షుడు ధర్మ వరం.సుబ్బారావు ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న శ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో లోకేష్ పేరు మీద సుబ్బారావు ప్రత్యేక పూజలు జరిపించారు. లోకేష్ జన్మదినం శుభాకాంక్షలతో ఆయన పేరును రాయించిన భారీ కేకును కట్ చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులకు తినిపించి వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం పేదలకు, స్థానికులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అదే తరుణంలో ఈనెల 27న నారా.లోకేష్ యువగళం పేరుతో 400 వందల కిలోమీటర్లు పాదయాత్రను కుప్పం నుండి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఆ పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని నగరంలోని పలు ఆలయాల్లో ధర్మవరం పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, టీడీపీ మహిళా విభాగం నేతలు, టీడీపీ అభిమానులు, నందమూరి అభిమానులు, లోకేష్ అభిమానులు, కార్యకర్తలు భారీఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

నెల్లూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: ఆక్రమణలు తొలగించి మసీదు భూమిని మసీదుకు అప్పగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి జియాఉల్‌హక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అతి పురాతన మైనా మసీదు, జామియా మసీదుకు సంబంధించిన వక్ఫ్‌బోర్డ్ భూమి సర్వే నెంబరు 361/1లో 3 ఎకరాల 53 సెంట్లు భూమి నెల్లూరు నగరం మూలాపేటలో ఆక్రమణకు గురైందని, ఈ భూమినని సర్వే చేయించి కార్పొరేషన్ ద్వారా మంజూరైన అనుమతులు రద్దు చేసి కరెంటు మీటర్లు తొలగించి, ఆక్రమణలను తొలగించాలని, లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. నెల్లూరు నగరం కోటమిట్టలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 8 కోట్లతో మైనార్టీల కోసం పేదల పెళ్లిళ్ల కోసం షాదీమంజిల్ నిర్మాణం పూర్తి చేసి గత సంవత్సరంలో రంజాన్ మాసంలో శాసనసభ్యులు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం చేసి సంవత్సరం అవుతున్నా కూడా ప్రభుత్వం పెళ్లిళ్లకు షాదీమంజిల్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మసీదు మరమ్మతుల కోసం నిధులు కేటాయించింది కానీ ఒక్క మసీదుకు కూడా నిధులు మంజూరు కాలేదన్నారు. ప్రభు త్వం వెంటనే చర్యలు తీసుకుని మసీదులకు నిధులు కేటాయించాలన్నారు. మౌలా నా అబ్దుల్ అజీజ్, ఉమర్, హాజీ సందాని, షేక్ ఉస్మాన్, మొహమ్మద్ షాహుల్, షేక్ ముజాహిద్, హఫీజుల్లా, షేక్ మహబూబ్‌బాషా, షేక్ సుబహాన్ బాషా, షేక్ రెహమాన్, షేక్ ఫరూఖ్, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలని ఫిర్యాదు

నెల్లూరు కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త: నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని తూకుమాను మిట్ట ప్రాంతంలో రాకపోకలకు తీవ్రమైన అసౌకర్యం కలిగిస్తున్న పాత ఇనుము, ప్లాస్టిక్ వ్యాపారస్తులకు సంబంధించిన ఆక్రమణలను తొలగించాలని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌కు స్థానికులు వినతిపత్రంతో ఫిర్యాదు చేశారు. తూకుమాను మిట్ట(బీఈడీ కాలేజి పక్క సందు) రోడ్డును ఆక్రమించడం వలన నిత్యం అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. గత నెల 26వ తేదీన కూడా ప్లాస్టిక్ వ్యాపారస్తుల ఆక్రమణలను తొలగించమని అర్జీ ద్వారా ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. నేటికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆ ఆక్రమణలను తొలగించాలని ఫిర్యాదు చేశారు. ఇదే విషయం గురించి గతంలో స్థానిక కార్పొరేటర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టరులను కలిసి విన్నవించడం జరిగిందని తెలిపారు. స్పందించిన కమిషనర్ ఆ ఆక్రమణలను పోలీసు సహాయంతో వెంటనే తొలగించాలని కింది సిబ్బందిని ఆదేశించారు.

నిర్దేశించిన సమయానికి పరిష్కారం అందించండి

నెల్లూరు కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పం దన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన సమయంలోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్యాల యంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని కమిషనర్ సంబంధిత అధికారులను సూ చించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహిం చాలని, సూచించిన గడువు లోపు సమస్యలు పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిష నర్ ద్వారా 7 సమస్యలు, స్పందన వేదికలో 31 విజ్ఞప్తులను అందుకున్నామని, గడవు లోపు పరిష్కరిం చేం దుకు కృషి చేస్తామని తెలిపారు. స్పందన వేదికలో మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, సెక్రటరీ హేమావతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రిజర్వాయర్ రక్షణ కొరకు చర్యలు తీసుకోండి

నెల్లూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: కనిగిరి రిజర్వాయర్ రక్షణ రాతి తిప్పను ధ్వంసం చేశారని, దాని రక్షణకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కారక్రమంలో జేసీ కూర్మనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అధికారుల అండతో మైనింగ్ మాఫియా చెలరేగిపోతుండడంతో రిజర్వాయర్ ఉనికికే ప్రమాదం సంభవిస్తుందన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ఒవేరు పంచాయతీలో కనిగిరి రిజర్వాయర్‌కు ఉత్తరభాగాన రక్షణ కట్టగా ఉన్న రాతికొండలను ఏ ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీగా ధ్వంసం చేశారు. 50 శాతం రాతి కొండలు భారీ గుంటలుగా మారాయన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కనిగిరి రిజర్వాయర్ నుంచి సీవేజ్ నీరు బయటకు రావడం జరిగిందన్నారు. రాతి తిప్పలను ధ్వంసం చేయడం ఆపకపోతే కనిగిరి రిజర్వాయర్‌కు పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకా ప్రవీణ్‌కుమార్, ముప్పల రాంబాబు, ఆదినారాయణ, మారం కృష్ణనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు వెంకటేశ్వరస్వామి గుడిలో ప్రత్యేక పూజలు

నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పంచాయ తీరాజ్‌శాఖ మంత్రి నారా.లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి గుడిలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్ల మెంటు తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక .భూలక్ష్మి లోకేష్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పనబాక మాట్లాడుతూ లోకేష్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు. అదేవిధంగా ఈనెల 27న కుప్పం నుంచి లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం కావాలని ఆ భగవంతుడిని కోరుకున్నానని తెలిపారు. ఈ పూజల్లో ఆమెతోపాటు తాళ్ళపాక.అనూరాధ, కొమారి.విజయ, గోడ.పద్మమ్మ, శ్రీదేవి, మంగమ్మ, మల్లిక, కొల్లూరు. విజయ, వెంకటలక్ష్మి, సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి , సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా ఆర్థిక పరిస్థితి ఆశించిన మేర బాగాలేకపోయినా అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటివరకు రాష్ట్రంలో 1.75 లక్షల కోట్లు వివిధ పథకాల పేర వ్యయం చేయడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో ఎఫ్‌డీఆర్ నిధులతో 1.90 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి , కాలువ లైనింగ్ పనులు, 39 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను, అదేవిధంగా 50 లక్షల వ్యయంతో నిర్మించిన సైడు కాలువ నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 49 సచివాలయాల పరిధిలో 54,775 గడపలను ముఖ్యమంత్రి రూపొందించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వెళ్లడం జరిగిందన్నారు. ప్రతి సచివాలయానికి వివిధ అభివృద్ధి పనులకు గానూ 20 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. కేవలం పడుగుపాడు పంచాయతీ పరిధికి సంబంధించి 2వ సచివాలయ పరిధిలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 13.75 కోట్లు వివిధ పథకాల పేరిట అభివృద్ధి, సంక్షేమం చేయడం ఒక రికార్డు అన్నారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. అంతకుముందు గ్రామ ఊరి పొలిమేర నుంచి పూల వర్షం కురిపిస్తూ ప్రజలు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. హరిప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షాజహాన్, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ రాకీ, వైసీపీ నేతలు శ్రీనివాసులురెడ్డి, విజయసేనారెడ్డి, ఎం. చిరంజీవి, కె. మల్లికార్జున, కె. ప్రసాద్, తదితరులు ఉన్నారు.

లోకేష్ పాదయాత్రపై జనాల్లో నవ్వుల పువ్వులు

కోవూరు, జనవరి23ప్రభాతవార్త : తెలుగు సక్రమంగా రాని వ్యక్తి, అభివృద్ధి అంటే సక్రమంగా తెలియని మనిషి ఈ నెల 27న పాదయాత్ర చేస్తున్నాడని ప్రకటించడం రాష్ట్ర ప్రజానీకం అంతా నవ్వుకుంటున్నారని, ఆయన ఎవరో కాదు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చంద్రబాబు తనయుడు లోకేష్‌బాబే అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్ని కిలోమీటర్లు ఈ ఎత్తుబారపు వ్యక్తి నడస్తాడా.. మధ్యలోనే ఆపేస్తాడా అని రాష్ట్ర ప్రజానీకం చర్చించుకుంటున్నారన్నారు. పప్పుముద్ద పాదయాత్ర చేయడం సరియేనా అని ప్రశ్నించారు. కేవలం పార్టీ ఉనికిని కాపాడుకునేందుకే ఈ పాదయాత్ర తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. 5 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన మీరు ఏ విధమైన అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. రాజకీయాలకు రాకముందు 2 ఎకరాల ఆసామిగా ఉన్న చంద్రబాబు నాయుడు నేడు 4 లక్షల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడుని, దత్త పుత్రుడును నమ్మే పరిస్థితి లేదన్నారు. లోకేష్‌బాబు పాదయాత్ర చేసినా, దత్తపుత్రుడు డబ్బులు మూటలు తీసుకున్నా రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు భూస్థాపితం కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికిల్లోనే చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పారని, 2024 ఎన్నికల్లో ఆ పార్టీ కనుమరుగైపోవడం ఖాయమని పేర్కొన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృది పథంలో పయనింపజేసే సత్తా కేవలం జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని, రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికే తీర్మానించారన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి ఆయనే అని ప్రసన్న పేర్కొన్నారు. గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లు, 22 పార్లమెంట్ సీట్లు ఇచ్చి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వంపైనా, జగన్‌మోహన్‌రెడ్డిపైనా విమర్శలు చేయడం మానుకోవాలని హితవు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

దర్గా దగ్గరగా ఉండే ప్రాంతంలో ఎలాంటి కట్టడం చేయవద్దు

నెల్లూరు ఆర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: స్పందనలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు బారాషహీద్ దర్గాలో అద్దగోలు నిర్మాణాలకు వ్యతిరేకంగా జేసీకి వివరించడం జరిగింది. గతంలో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ సమయంలో అధికారయం త్రాంగం పాలన సాగించే స్థలంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి 12 రూములు లంగర్‌ఖానా అని అద్దగోలు నిర్మాణం చేపట్టారని ఇది పూర్తిగా విరుద్ధమని బారాషహీద్ దర్గా అనేక చోట్ల నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలాలు చాలా ఉన్నాయి. వాటిని ఉప యోగంలో తీసుకురావాలని కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో భక్తుల తాకిడి ఎక్కువ అయ్యే సందర్భం ఉందని కాబట్టి అందుకు దర్గా దగ్గరగా ఉండే ప్రాంతంలో ఎలాంటి కట్టడం చేయవద్దని వీలైతే దర్గా ఆవర ణలో అనేక స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయి కాబట్టి అక్కడ ఏదైనా కట్టడాలు కట్టాలని కోరడం జరిగింది. వక్ఫ్ అధికారులకు తెలియకుండా ఇలాంటి ఈ కట్టడాలు జరుగుతున్నాయని వక్ఫ్ అధికారులు ఎటువంటి అనుమతి లేకుండా ఈ కట్టడాలు చేపడు తున్నారని జేసీ క్షేత్రస్థాయిలో పరిశీలించి వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరడం జరిగింది. ఇందుకు జేసీ సానుకూలంగా స్పందించి సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి హయాత్‌బాబా, పార్లమెంటు కార్యదర్శి కనపర్తి గంగాధర్, అస్లాం, సత్తార్, మౌలానా అజీజ్, రసూల్‌బాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్ పరిశీలించిన డీఎస్పీ

సైదాపురం, జనవరి 23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న పోలీసుస్టేషన్‌ను ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి సాధారణ తనిఖీల్లో భాగంగా సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి పెండింగ్‌లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సైదాపురం ఎస్ఐ ఉమాశంకర్, హెడ్ కానిస్టేబుల్ గణేష్ తదితరులు ఉన్నారు.

వెంకటాచలం తహశీల్దార్‌గా కృష్ణ బాధ్యతలు

వెంకటాచలం జనవరి 23 ప్రభాతవార్త వెంకటాచలం మండల తహ శీల్దార్‌గా పి.కృష్ణ జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సోమవారం వెంకటాచలంలో తహశీల్దార్ కార్యలంలో పి,కృష్ణ భాద్యతలు స్వీకరించా రు.వి ధులు పట్ల అంకీత భావంతో పనిచేసి అదికారులు వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎక్కడ విదులు నిర్వహించిన రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి తక్షణమే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తాడు.భాద్యతలు స్వీకరించిన మరుక్షణమే విఆ ర్వోలు,ఆర్ఐలతో అత్యవసర సమావే శము ఏర్పాటు చేశారు.రె విన్యూ శాఖ శిబ్బంది ఎవ్వరైనా విధులను భ్యాతగా నిర్వహించాలని,సమస్యల పట్ల నిర్లక్ష్యం వస్తే వారిపై వేటు తప్పదన్నారు.రీసర్వే పక్కాగా నిర్వహించాలని సూచించారు.డివ్యూటి తహశీల్దార్ సుబాషిణి,విజయకూ మర్,ఆర్ ఐలు శివకుమార్,మంజుల పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

నెల్లూరు జనవరి 23, ప్రభాతవార్త– వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ 41వ జన్మదిన వేడుకలను సోమవారం టీడీ పీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమి రెడ్డి.పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. మొదట కార్యా లయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేకును మా జీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, అబ్దుల్‌అజీజ్‌లు నారాయణ వైద్య కళాశాల ఆధ్వర్యంలో పట్టాభిరా మిరెడ్డిలు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. సోమిరెడ్డి, అబ్దుల్‌అజీజ్, పట్టాభిరామిరెడ్డిలు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, అబ్దుల్‌లు మాట్లాడుతూ రాష్ట్రం తిరిగి అభివృద్ధిలోకి వచ్చి రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలనే బలమైన సంకల్పంతో, ఒక నరరూప రాక్షసుడుని ఎదురించేందుకు ధైర్యంగా ఈనెల 27న కుప్పం నుంచి 400రోజులపాటు కొనసాగేలా యువ గళం పేరుతో ప్రారంభిస్తున్న పాదయాత్ర సాదాసీదా పాదయాత్ర కాదని, అది ఒక ధీరుడు ధైర్యంగా చేపడు తున్న సాహసయాత్రన్నారు. ఈ యాత్రలో రాష్ట్రంలోని యువత భారీ ఎత్తున లోకేష్‌బాబుకు సంఘీభా వంగానే కాక, రాక్షసపాలనకు చరమగీతం పాడేందుకు నడుం బిగించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో ఎన్నో పాదయాత్రలు జరిగాయని, ఏనాడు ఏపార్టీ అడ్డు చెప్పలేదన్నారు. కాని ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న ఈ జగన్ ప్రభుత్వం లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఎదు ర్కోవాల్సి ఉంటుందని, అదే జరిగితే సహించే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటరమణారెడ్డి, కార్యదర్శి జన్ని.రమణయ్య,మాజీ ఎమ్మెల్లేలు కంభం.విజ యరామిరెడ్డి, కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, ధర్మవరం.సుబ్బా రావు, పనబాక.భూలక్ష్మి, దొడ్డపనేని.రాజానా యుడు,సాభీర్‌ఖాన్, జలదంకి.సుధాకర్, కె.బాలకృ ష్ణచౌదరికన పర్తి.గంగాధర్, పెం చలనాయుడు, కిలారి. వెంకటస్వామినాయుడు, తాళ్ళపాక.అనూరాధ, కుప్వారపు. బాలాజీ, నెల్లూరు. మురళి నాయుడు, కొల్లూరు. విజయ, కప్పిర.రేవతి, బొమ్మి.సురేంద్ర, ఊరందూరు.సురేంద్రబాబు, హయాత్‌బాబా, కొమారి.విజయమ్మ, గోడ.పద్మ, శ్రీదేవి, సుశీలమ్మ, పావురాళ్ళ.రమేష్, నారా.శ్రీనివాసులునాయుడు,

ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

సైదాపురం, జనవరి 23, ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సైదాపురం మండ లంలో చేసిన పనులకు సంబంధించి సోమవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 2020-2021, 2021-2022 సంవత్సరాలకు సంబంధించి తదితర పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లోని పంచాయతీల్లో ఇటీవల తనిఖీనిర్వహించారు. దీంతో 31 పంచాయతీలకు సంబంధించి రూ. 1,49,047 అవకతవకలు జరిగాయని వారు గుర్తించారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించి కొన్ని మొక్కలు తేడా రావడం జరిగింది. సదరు మొక్కలను 15 రోజుల్లోపు నాటి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కనిగిరి ఏపీడీ సంజీవయ్య, అంబూడ్స్‌మెన్ వెంకటరెడ్డి, నెల్లూరు విజిలెన్స్ అధికారి సురేష్‌బాబు, నెల్లూరు క్లస్టర్ శ్రీహరి, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, జెడ్పీటీసీ పోలయ్య, ఏపీవోమురళి,ఎస్ఆర్‌పి,డీఆర్‌పిలు,ఇంజనీర్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఎన్ఆర్ఈజీఎస్‌సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నియమాలను పాటించి భద్రంగా ఉందాం

చేజర్ల,జనవరి23ప్రభాతవార్త: రహదారి నియమాలను పాటించి మన ప్రాణాలను భద్రంగా కాపాడు కోవడంతోపాటు ఎదుటివారి ప్రాణాలను కాపాడేందుకు వాహన చోదకులు రహదారి నియమాలు పాటించాలని ఆత్మకూరు ఎంవిఐ రాములు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం చేజర్లలో జరిగిన రహదారి భద్రత వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటినుంచి బయలుదేరిన ప్రతి వాహన చోదకుడు క్షేమంగా ఇల్లుచేరుకోవాలని వారి కుటుంబ సభ్యులు కోరుకుంటారు. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వాహనచోదకులు మద్యం సేవించి వాహనాలను నడపడం , ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనంపై ప్రయాణించడం , ఆటోల్లో పరిమితి మించి ప్రయాణీకులను తరలించరాదన్నారు .వాహనాలను నడిపే సమయంలో పెద్ద పెద్ద సౌండ్‌లతో టేప్‌రికార్డులు పెట్టడం , ఇయర్‌ఫోన్ పెట్టి ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం , మత్తులో డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు జరుగుతాయన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన మన ప్రాణాలతోపాటు ఎదుటివారి ప్రాణాలను తీసి వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టకుండా ఉండాలంటే తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆయన కోరారు. వాహనాలను తనిఖీ చేసే సమయంలో వాహనాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ అధికారులకు చూపించి సహకరించాలన్నారు. ప్రతి వాహన చోదకుడు తన వాహనానికి సంబంధించిన పత్రాలను అప్‌డేట్ లో ఉంచుకోవడంతోపాటు వాహనంలోనే రికార్డులను ఉంచాలన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు, సిబ్బంది , ఆటోవాలాలు, స్కూటరిస్ట్‌లతో అవగాహనా కార్యక్రమం నిర్వహిచడంతోపాటు రికార్డులు చేబూని చేజర్ల వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సురక్షిత ప్రయాణం కోసం భద్రతా నియమాలను పాటించడం తప్పనిసరి అని వారు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారంపై సమిష్టి కృషి

మర్రిపాడు,జనవరి23ప్రభాతవార్త: అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కంపసముద్రంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలపై సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. దేశ ప్రజలందరూ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలపై ఆసక్తిగా గమనిస్తున్నా రన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకం అందేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు వలన వాలంటీర్ వ్యవస్థ వచ్చిందని , వాలంటీర్లు తమ పరిధిలోని 50కుటుంబాలకు నిరంతరం మెరుగైన సేవలందిస్తున్నారు . అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన సమస్యలపై స్పందించాలన్నారు . లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. రెవెన్యూ సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకొనకుండా వారి పనులను చేయాలన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులంతా కలసిమెలసి ఉండాలన్నారు .సోమశిల హైలెవల్ కెనాల్ పనుల్లో భాగంగా కంపసముద్రం వద్ద రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నా మన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయినతర్వాత ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారుతుందన్నారు .బంగారుపంట పండే ప్రతి మెట్టభూమికి ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ పి.నాగమణి, తహసిల్దార్ హేమంత్‌కుమార్, మండల వైసిపి కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, బూదవాడ సొసైటీ మాజీ అధ్యక్షుడు చెన్ను శ్రీధర్‌రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు రాజారెడ్డి, కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

కోర్డు కేసులపై డిఎల్‌పిఓ విచారణ

వరికుంటపాడు జనవరి23 ప్రభాత వార్త : మండలంలోని నల్లబోతులవారిపల్లి,గణేశ్వరాపురం గ్రామ పంచాయతీల్లో వివిధ సమస్యల పై కోరు లలో నడుస్తున్న కేసులను గురించి కావలి డిఎల్‌పిఓ ఆదినారాయణ సోమవారం ఆ గ్రామాల్లో పర్యటించి కేసులను గురించి విచారించారు. నల్లబోతులవారి పల్లి గ్రామము వద్ద కోళ్ళ ఫాం నిర్మాణాన్ని ఆపాలంటూ గ్రామస్థులు కోర్టుకు పోగా,ఆవిషయం ఇరువర్గాలను విచారించి,వ్రాత పూర్వకంగా అర్జీలు తీసుకున్నారు,ఈ సందర్భంగా కోళ్ళఫాం ఏర్పాటు చేయడం లేదని ,అక్కడ డైరీ ఫాం పెడుతున్నట్లు వారు డిఎల్‌పిఓ కి తెలుపగా,గ్రామ పంచాయతీ అనుమతి పొందాలని సూచించారు.అనం తరం గణేశ్వరాపురం గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల పనులకు సంబందించిన తన బిల్లు నగదును సర్పంచ్ వాడుకున్నారనే కారణంతో ఓక వ్యక్తి కోర్టును సంప్రదించగా,కోర్టు ఆదేశానుసారం సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేయగా అందుకు సంబందించి విచారిన జరుపగా,ఆ వ్యక్తి తనకు రావాల్సిన నగదు చెల్లించారని,కాని తన నగదు సుమారు 16 నెలల తరువాత కోర్టుకు వెళ్ళిన తరువాత ఇచ్చారు కాబట్టి తనకు ఆ నగదుకు వడ్డీ మరియు తనకు కోర్టుకు వెళ్ళినందుకు గాను 3 లక్షల రూపాయాలు ఇంకా ఇవ్వాలని డిఎల్‌పిఓ కి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం డిఎల్‌పిఓ మాట్లాడుతూ ఇరువర్గాల నుండి వినతులు తీసుకోవడం జరిగిందని,ఉన్నతాధికారులకు తెలియపరుస్తామన్నారు.

ఇంటి పన్నును వసూళ్ళు చేయండి : పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నును త్వరితిగతిన వసూళ్ళు చేయాలని డిల్‌పిఓ ఆదినారాయణ సూచించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని డిఎల్‌పిఓ నిర్వహించారు .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటలనుండి 5 గంటల వరకు తప్పనిసరిగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని,స్పందనకు హాజరుకానీ సచివాలయ సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవన్నారు,జెఎస్ఎస్,ఇంటింటా చెత్తసేకరణ జరిగేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఒ విజయభాస్కర్‌రావు,ఈఒఆర్డి సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి జగనన్న పెద్ద పీట - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు,జనవరి23ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను మరింత ప్రోత్సహించి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడాభివృద్ధికి పెత్త పీట వేస్తున్నారని ఆత్మ ఊకరు శాసనసభ్యులుమేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్-14, అండర్17నెట్‌బాల్ పోటీల విజేతలకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి బహుమతలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు ఎంత పెద్దపీట వేస్తున్నారో క్రీడలను , క్రీడాకారులను అదే విధంగా ప్రోత్సహిస్తున్నా రన్నారు .రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పోటీలను తిలకించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కొందరు క్రీడాకారులు షూ లేకుండా ఆడుతుండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వచ్చే ఏడాది జరిగే క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు తమ మేకపాటి గౌతంరెడ్డి ఫౌండేషన్ దా ్వరా షూ అందజేస్తామన్నారు. ఈసందర్భంగా నెట్‌బాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అండర్-14 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి వైఎ స్ఆర్ కడపజిల్లా , రెండవ బహుమతి అనంతపురం , అండర్-17 బాలికలు ప్రథమ బహుమతి అనంతపురం, రెండవ బహుమతి పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, అండర్-14బాలుర విభాగంలో మొదటి బహుమతి విశాఖపట్నం, ద్వితీయ బహుమతి వైఎస్ఆర్ కడపజిల్లా, అండర్-17 ప్రథమ బహుమతి పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, ద్వితీయ బహుమతి పశ్చిమగోదావరిజిల్లా జట్లు గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఆత్మకూరు సొసైటీ ప్రెసిడెంట్ ప్రతాప్‌రెడ్డి, వైసిపి లీడర్స్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి,కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణచైతన్య మెగా జాబ్‌డ్రైవ్‌కు విశేష స్పందన

నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త–విద్య నగరంలోని స్థానిక కృష్ణచైతన్య ఇన్స్‌టిటూ ట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం అలస్టమ్ మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన మెగా జాబ్‌డ్రైవ్‌కు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించింది. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్ వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు ఈ జాబ్ మేళాలో ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యార్థులతోపాటూ జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సుమారు 20 ఐటి కంపెనీలు, అనేక పరిశ్రమలతో చర్చించి ఈ జాబ్ మేళాను నిర్వహించటం జరిగిందన్నారు. ఈ మేళాలో 1031 మంది ఈ మేళాలో పాల్గొన్నారని 320 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపిక అయ్యార న్నా రు. దీనితో తమలక్ష్యం నెరవేరిందని,రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యో గఅవకాశాలు కల్పించే దుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఉద్యోగాలు ఎంపికైన వారికి ఈ సందర్భంగా శుభా కాంక్షాలు తెలిపారు. అనంతరం ఐటి కంపెనీ ప్రతినిధులు హెచ్‌ఆర్, గ్రూప్‌డిస్కషన్స్ వం టివి నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వా రిని ఉద్యోగాల కుఎం పిక చేవారు. ఈ కార్య క్రమంలో పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యూ.మల్లిఖార్జునయ్య, ట.జ్యోతి, ప్లేస్‌మెంట్ అధికారి డి.భానుచంద్ర రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాజశ్యామల యాగం

వింజమూరు, జనవరి23 ప్రభాతవార్త: వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణసమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆల యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో రాజశ్యామల యాగంను భక్తులతో కలిసి ఆలయ అర్చకులు కోవూరు సాయి నిర్వహించారు. గుప్త నవరాత్రిఉత్సవాల్లో భాగంగా రాజశ్యామల యాగాన్ని నిర్వహించామన్నారు. రాజ శ్యామల యాగం రాజ శ్రేయస్సును అం దిం చేదని, రాజ్యాన్ని ప్రసాధించేదని పెద్దలు అభివర్ణిస్తారని, కానీ యాగం వలన అంతర్గ త శక్తి , ఆకర్షణ శక్తి లభిస్తుందన్